


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం । 22 । మార్చి । 2026




# ఆత్మీయతకు ప్రతీక రంజాన్

- ప్రేమ, శాంతికి నిదర్శనం రంజాన్
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ టౌన్/అక్షిత న్యూస్:** రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో శాంతి యుతంగా జరుపుకోవాలి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ, సినిమాట్రోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మత సామరస్యానికి మిగతా 2లో..



# జన ఔషధి కేంద్రాల్లో చౌక ధరకే మెడిసిన్

- కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** రాష్ట్రంలో మెడిసిన్స్ కొనుగోలు సామాన్య ప్రజలకు భారంగా మారిన నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రజలంతా పీఎం జన ఔషధి కేంద్రాల్లో దొరికే చౌక మందులను వినియోగించుకోవాలని కోరారు. శనివారం నగరంలోని ముకరంపుర డాక్టర్ స్ట్రీట్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ 'ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రంను ప్రారంభించారు. మిగతా 2లో..

# పంతం తగ్గలే పట్టు వీడలే

ఫలించని బుజ్జగింపులు!

పదవులు కాదు ఆత్మగౌరవం

జీవన్ రెడ్డితో మంత్రుల 'బ్రేక్ ఫాస్ట్' మీటింగ్

దేవుడు శాసిస్తే జీవుడు అనుసరణ

జగిత్యాలలో రాజకీయ చిచ్చు



**జగిత్యాల, అక్షిత బ్యూరో:** పంతం తగ్గలే... పట్టు వీడలే. ఫలించని మంత్రుల బుజ్జగింపులు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ తో ఉన్న అనుబంధం పటాపంచలు కానుంది. పదవులు అటుంచితే తనకు ఆత్మగౌరవం దక్కడం లేదని జీవన్ రెడ్డి అంతర్మథనం. కాంగ్రెస్ తో తనకు ఉన్న బంధం తనకు ఇలాంటి పరిస్థితి వస్తుందని ఊహించకపోవచ్చు. జీవన్ రెడ్డి వర్సెస్ సంజయ్ మధ్య చిచ్చు చిలికి చిలికి గాలివానగా తలపిస్తుంది.

దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్రను పోషించిన సీనియర్ నేత, జీవన్ రెడ్డిని దారికి తెచ్చుకునేందుకు అధికార పార్టీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. పార్టీ ఫిరాయింపులు, వలస నేతల ప్రాధాన్యతపై రగిలిపోతున్న జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు మంత్రుల బృందం రంగంలోకి దిగింది. ఈ ఉదయం ఆయన నివాసంలో జరిగిన ఈ భేటీ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.


రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పిలుపును తిరస్కరించిన జీవన్ రెడ్డిని ప్రసన్నం చేసుకునేందుకు మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆయన ఇంటికి వెళ్లారు. మీడియాను లోపలికి అనుమతించకుండా, అల్పాహారం చేస్తూ సుమారు గంటన్నర పాటు జీవన్ రెడ్డితో వీరు సుదీర్ఘంగా చర్చలు జరిపారు.

నేటి కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ మిగతా 2లో..

# ఆలయ అభివృద్ధికి కృషి


- అభివృద్ధి పనులు వేగవంతం
- శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో పనులకు శంకుస్థాపన
- మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:** నగరంలోని బల్దియా పరిధి 19వ డివిజన్‌లో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో బల్దియా సాధారణ నిధులతో రూ. 29.70 లక్షల





అంచనా వ్యయంతో చేపట్టనున్న బిటి ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు మంత్రి కొండా సురేఖ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు మిగతా 2లో..



# కష్టం మాది.. "కటింగ్" మీది !

- అభివృద్ధి మాది శిలాఫలకాలు మీవి !!
- సీఎం పర్యటనపై హరీష్ రావు ఫైర్
- కళ్లు తెరువు కాళేశ్వరం ప్రాముఖ్యత తెలుసుకో
- మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలో క్యాంప్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఘాటు విమర్శలు గుప్పించారు. సీఎం పర్యటన నేపథ్యంలో బహిరంగ లేఖ విడుదల చేస్తూ, సిద్దిపేట నియోజకవర్గానికి మిగతా 2లో..



# ఆత్మీయతకు ప్రతీక రంజాన్

మొదటి పేజీ తరువాయి..

ప్రతీక రంజాన్ నెల రోజుల పాటు ఎంతో నిష్టతో ఉపవాస దీక్షలు చేస్తారని పేర్కొన్నారు. రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. రంజాన్ పండుగను కులమతాలకు అతీతంగా జరుపుకోవడం ఇక్కడి ప్రజల ఐకమత్యానికి ప్రతీక అన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉందని, పవిత్ర రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని, ముస్లింలందరూ రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు అత్యంత నిష్టతో అల్లాను ప్రార్థిస్తారని తెలిపారు. ఆత్మీయతకు మారుపేరైన రంజాన్ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. నల్గొండ మరియు రాష్ట్రంలో ఉన్న ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ మౌలానా సాబ్ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అఫీస్ ఖాన్ ఎస్పీ శరత్ చంద్ర పవర్. బషీర్ నల్లగొండ పట్టణ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## జన ఔషధి కేంద్రాల్లో చౌక ధరకే మెడిసిన్

మొదటి పేజీ తరువాయి..

పేద ప్రజలకు వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో నరేంద్రమోదీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకొచ్చారని చెప్పారు. దీంతో పాటు ప్రైవేట్ మెడికల్ షాపుల్లో మెడిసిన్స్ కొనుగోలు చేయాలంటే అత్యంత ఖరీదైన వ్యవహారమైందన్నారు. మెడిసిన్ కొనుగోలు చేసే స్థోమత లేక ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల బాధలు, ఆర్థిక కష్టాలు తెలుసు కాబట్టే నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాలు తెరిచి చౌక ధరకే మెడిసిన్స్ అందిస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాలు అంటే ప్రభుత్వం తక్కువ ధరలకు నాణ్యమైన జనరిక్ మందులు అందించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక మెడికల్ స్టోర్లు అని, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన అనే పథకం కింద నిర్వహించబడుతున్నాయని తెలిపారు. బ్రాండెడ్ మందులపై ఖర్చు తగ్గించడం, గ్రామీణ ప్రాంతాల్లో కూడా చౌక ధరలకే మందుల అందుబాటులో ఉంచడం, ఆరోగ్య సేవలను అందరికి అందుబాటులోకి తేవడంతో పాటు ప్రజలను జనరిక్ మెడిసిన్ వాడకాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మోదీ ప్రభుత్వం ఈ జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి కృషి

మొదటి పేజీ తరువాయి..

నిర్వహించి, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ ఒని స్వర్ణలత భాస్కర్, స్థానిక ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో రంజాన్ అలాయ్ బాలయ్‌లో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్‌రావు

**ముస్లిం సోదరులకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు**

**రంజాన్ ప్రేమ, దయ, సౌభ్రాతృత్వానికి ప్రతీక మత సామరస్యానికి తెలంగాణ దేశానికి ఆదర్శం హరీష్ రావు**

**మైనార్టీల అభివృద్ధికి పలు కార్యక్రమాలు షాదీ ఖానా, హజ్ హౌస్‌తో సిద్దిపేటకు ప్రత్యేక గుర్తింపు**



సిద్దిపేట, జిల్లా అక్షిత ప్రతినిధి:

భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న రంజాన్ పండుగ వేడుకల్లో సిద్దిపేటలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని ముస్లిం సోదర, సోదరీ మణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి ముస్లిం సోదరులతో అలాయ్ బాలయ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలకు ముగింపు వేడుకగా ఈద్-ఉల్-ఫితర్ ఎంతో విశిష్టమైందని పేర్కొన్నారు. ఈ



మాసంలో అవతరించిన పవిత్ర ఖురాన్ మానవాళికి శాంతి, దయ, సౌభ్రాతృత్వం వంటి విలువలను బోధిస్తుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే గొప్ప పండుగల్లో రంజాన్ ఒకటని, ఇది చెడు భావనలు, ద్వేషం, అధర్మాన్ని తొలగించే పవిత్ర సందర్భమని ఆయన తెలిపారు. ప్రేమ, కరుణ, సహనంతో సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి ఈ పండుగలో ఉందని చెప్పారు.

తెలంగాణ గంగా-జమునా తెహజీబ్‌కు ప్రతీకగా నిలిచిందని, మత సామరస్యాన్ని కాపాడటంలో దేశానికి ఆదర్శంగా ఉందని హరీష్ రావు పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పరం పండుగలను కలిసి జరుపుకునే సంప్రదాయం తెలంగాణ ప్రత్యేకత అని కొనియాడారు. అల్లాహ్ దయతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ, ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు ఫలించాలని ఆకాంక్షించారు. సిద్దిపేటలో ముస్లిం మైనార్టీల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఆయన గుర్తుచేశారు. దేశంలోనే తొలి షాదీ ఖానా సిద్దిపేటలో నిర్మించామని, హైదరాబాద్ తరువాత హజ్ హౌస్ కూడా ఇక్కడ ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే రాష్ట్రంలోనే మొట్టమొదటి ఆఖరి సఫర్ వాహనాన్ని కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని అలాగే పట్టణంలోని సుమారు 700 మంది పేద ముస్లిం కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్లను అందజేసామని మైనార్టీల సంక్షేమం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని హరీష్ రావు స్పష్టం చేశారు.

# కష్టం మాది.. “కటింగ్” మీది !

మొదటి పేజీ తరువాయి..





కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అన్యాయాలను ఎత్తిచూపారు. హరీష్ రావు మాట్లాడుతూ, తమ ప్రభుత్వం మంజూరు చేసి అమలు చేసిన ప్రాజెక్టులకు ఇప్పుడు సీఎం వచ్చి ప్రారంభోత్సవాలు చేయడం అనేది ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య అని అన్నారు. “అప్పటి ముఖ్యమంత్రి మంజూరు చేసిన పనులకు ఇప్పుడు మీరు వస్తున్నారు. కష్టం మాది – రిబ్బన్ కటింగ్ మాత్రం మీది” అని విమర్శించారు. ప్రజల మనసుల్లో అసలు అభివృద్ధి ఎవరు చేశారో వారికి స్పష్టంగా తెలుసని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పరిశ్రమ ఏర్పాటుకు కాళేశ్వరం నీటిపారుదల ఎంతో కీలకమైందని చెప్పారు. గతంలో ఈ ప్రాజెక్ట్‌ను విమర్శించిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు అదే ప్రాజెక్ట్ వల్ల వచ్చిన ప్రయోజనాలను వినియోగించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. “కాళేశ్వరం కులేశ్వరం అన్న మీరు, ఇప్పుడు అదే ప్రాజెక్ట్ వల్ల వచ్చిన ఫలితాలను ఎలా సమర్థిస్తారు?” అని ప్రశ్నించారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ, ఆయుష్ హాస్పిటల్, జిల్లా జైలు వంటి కీలక ప్రాజెక్టులన్నీ తమ ప్రభుత్వం మంజూరు చేసినవేనని హరీష్ రావు పేర్కొన్నారు. “నేను ఆరోగ్య మంత్రిగా ఉన్నప్పుడు ఆయుష్ హాస్పిటల్‌కు ఆమోదం ఇచ్చాం. ఇప్పుడు మీరు వచ్చి ప్రారంభిస్తున్నారు. మేము నిర్మించిన వాటికి మీరు శిలాఫలకాలు వేయడం తప్ప కొత్తగా ఏమీ చేయలేదు” అని విమర్శించారు.

రైతుల సమస్యలపై కూడా ప్రభుత్వం విఫలమైందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రుణమాఫీ హామీని ఇప్పటికీ అమలు చేయలేదని, మూడు పంటలకు రైతు బంధు అందించలేదని ఆరోపించారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వెంటనే నష్టపరిహారం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీష్ రావు నిలదీశారు. సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు ?1070 కోట్ల విలువైన పనులు రద్దు చేశారని ఆరోపించారు. ఆ పనులను తిరిగి ప్రారంభించేందుకు నిధులు కేటాయించాలని కోరారు.

సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటనపై కూడా ఆయన తీవ్రంగా స్పందించారు. “రుణమాఫీ చేయకపోతే సిద్దిపేటకు రాను అని పాత బస్టాండ్ వద్ద చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఏ ముఖంతో వస్తున్నారు?” అని ప్రశ్నించారు. ప్రజల కోసం ఏం చేశారో చెప్పడానికి వస్తున్నారా, లేక అభివృద్ధి పనులు ఆపేశామని చెప్పడానికి వస్తున్నారా అని నిలదీశారు. మీరు మా పనులకు శిలాఫలకాలు వేసుకోవడం మాకు ఇబ్బంది కాదు. కానీ మేము ప్రజల హృదయాల్లో అభివృద్ధి శిలాఫలకాలు వేసుకున్నాం అని అన్నారు.

# పంతం తగ్గలే.. పట్టు వీడలే

మొదటి పేజీ తరువాయి..

ఆశయాలకు అనుగుణంగా లేదు అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మంత్రుల ముందే తన ఆవేదనను వెళ్లగక్కినట్టు సమాచారం. సొంత పార్టీ నేతలకు అన్యాయం చేస్తూ, ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి పెద్దపీట వేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. మంత్రులు ఎంత బతిమాలినా జీవన్ రెడ్డి మెత్తబడినట్టు కనిపించడం లేదని సమాచారం. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, కాంగ్రెస్ పార్టీని వీడాలని ఆయన ఇప్పటికే తన నిర్ణయాన్ని తీసుకున్నారని తెలుస్తోంది.

ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి ప్రాథమిక సభ్యత్వంతో పాటు తన పదవులకు కూడా జీవన్ రెడ్డి రాజీనామా చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఉగాది తర్వాత తన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానని చెప్పిన ఆయన, బీఆర్ఎస్ వైపు వెళ్తారా? లేక స్వతంత్రంగా ఉంటారా? అనేది జగిత్యాల ప్రజలు, ఆయన అభిమానులు ఎదురు చూస్తున్నారు.





# పత్తి చేనులో పసికందు కలకలం

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** కాగజ్‌నగర్ మండలం వల్లగొండ గ్రామ పంచాయతీ సీతానగర్ శివారులో పత్తి చేనులో పసికందును గుడ్డలో కట్టి పడేసిన ఘటన వెలుగుచూసింది. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. శిశువును సురక్షితంగా బయటకు తీసి సంరక్షణలోకి తీసుకున్నారు. గుర్తుతెలియని వ్యక్తుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల, అక్షిత న్యూస్:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాతబజార్, జడ్చర్ల, కావేరమ్మపేట ప్రాంతాలలో నిర్వహించిన రంజాన్ వేడుకలలో నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ సోదరభావం, ప్రేమ, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించే ఈ పవిత్ర పండుగ అందరికీ శాంతి,



సౌభాగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా మైనార్టీ సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు.

# లింగమయ్య ఉత్సవాల నిబంధనలు సడలించాలి

**ఏప్రిల్ 5వ తేదీ వరకు పొడిగించాలి**

**చెంచులోకం రాష్ట్ర అధ్యక్షుడు కాట్రాజు శ్రీనివాసులు**

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** దట్టమేన అడవి ప్రాంతంలో జరిగే సలేశ్వరం లింగమయ్య జాతర ఉత్సవాలు ఏప్రిల్ 2న పౌర్ణమి సందర్భంగా నిర్వ హించే సలేశ్వర లింగమయ్య ఉత్సవాలపై నిబంధనలు సడలించాలని శనివారం లింగాలలో చెంచులోకం రాష్ట్ర అధ్యక్షుడు కాట్రాజు శ్రీనివాసులు కోరారు. ఈనెల 30 నుంచి ఏప్రిల్ 5 వ తేదీ వరకు వారం పాటు ఉత్సవాలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు వస్తున్న నేపథ్యంలో స్థానిక అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ కృషి చేసి ఐదో తేదీ వరకు పొడిగించేందుకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన అన్నారు.



# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంజాన్ పర్వదినం మానవత్వం, ప్రేమ, మతసామరస్యానికి ప్రతీక అని ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకుని నగరంలోని ఈద్గా ప్రాంగణంలో ఖౌమి ఏక్తా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలాదిమంది ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులను కలిసి హృదయపూర్వకంగా పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు





తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ పండుగ మనుషుల మధ్య ప్రేమ, సహనం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పవిత్ర పర్వదినమని తెలిపారు. ఉపవాస దీక్ష ద్వారా ఆత్మశుద్ధి సాధించి, బలహీన వర్గాలకు తోడ్పాటు అందించాలని ఈ పండుగ మనకు సందేశం ఇస్తుందని అన్నారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అలాగే నగరంలో అన్ని వర్గాల ప్రజలు తమ తమ పండుగలను ఆనందంగా జరుపుకుంటూ సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. మన పూర్వీకులు చూపిన ఐక్యత మార్గంలోనే ముందుకు సాగాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్.పీ. వెంకటేష్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, తదితరులతో పాటు నగర కార్పొరేటర్లు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# నిర్వహణలో నిర్లక్ష్యం!

**బల్మూర్ మండలం చెన్నారంలో నిరుపయోగంగా నీటి తొట్టి**

**గ్రామాల్లో శిథిలమైన నీటి తొట్లు**

**దాహంతో మూగజీవాలు విలవిల పట్టించుకోని అధికారులు**

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** ఎండాకాలంలో మూగజీవాల దప్పిక తీర్చడానికి ఏర్పాటు చేసిన నీటి తొట్లు నిరుపయోగంగా మారాయి. పంచాయతీ అధికా రులు వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో పశు వులు దాహంతో అలమటిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వీటిని ఉపాధి హామీ పథకం, పంచాయతీ నిధులతో గ్రామాల్లో నిర్మించారు. ఒక్కో నీటి తొట్టిని రూ.18వేలు వెచ్చించి ఏర్పాటు చేశారు. అయితే ఈ నీటి తొట్లు కొన్ని గ్రామాలకే పరిమితమయ్యాయి.

అచ్చంపేట నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో నీటి తొట్లు



లేవు. అయితే నీటి తొట్లు ఉన్న చోట నిర్వహణ కరువై ధ్వంసమయ్యాయి. నీటి తొట్లు అందుబాటులో లేక రైతులు పశువులను వ్యవసాయ బోరుబావుల వద్దకు తోలుకొని పోయి దప్పిక తీరుస్తున్నారు.

నియోజకవర్గంలోని మండలాల్లో నీటి తొట్ల ఆనవాళ్లు లేకుండా పోయాయి. పంచాయతీ అధికారులు ఇప్పటికైనా నీటి తొట్లను నిర్మించి మూగజీవాల దాహార్తిని తీర్చాలని రైతులు కోరుతున్నారు.

# రంజాన్ పండుగ శాంతి,ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది

**మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్**

**అదనపు రెవిన్యూ కలెక్టర్ వెంకరెడ్డి, సబ్ కలెక్టర్ కృష్ణ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి, అక్షిత న్యూస్:**

పవిత్ర రంజాన్ మాసం,సందర్భంగా భువనగిరి పట్టణం లోని ఈద్గాలో ఈద్ ఉల్ ఫిత్ర్ రంజాన్ పండుగ సందర్భంగా ప్రార్థణలు, అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు, ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఎండీ ఇస్తియాక్ అహ్మద్ సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన,యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వెంకరెడ్డి సబ్ కలెక్టర్ కృష్ణ రెడ్డి తహసీల్దార్,సేకూరి జగన్ ఈ సందర్భంగా అదనపు రెవిన్యూ కలెక్టర్ వెంకరెడ్డి సబ్ కలెక్టర్ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం లో,ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలు ముగించుకొని, రంజాన్ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా జిల్లా ప్రజలకు రంజాన్ (ఈద్-ఉల్- ఫితర్) పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల, (జకాత్) ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొ న్నారు. రంజాన్ పండుగ శాంతి,ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని,ప్రతి ఒక్కరూ ఆనందంగా,మత సామ రస్యంతోఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో ప్రేమ,పరస్పర గౌరవం మరింత బలపడాలని అందరికీ ఆరోగ్యం,సంతోషం కలగాలని ఆకాంక్షించారు.



అలాగే మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ మాట్లాడుతూ పట్టణం లోని ఈద్ గాహ్ వద్ద బందోబస్త్ కల్పించి శాంతి భద్రతలు పర్యవేక్షించిన ఎస్పీ అక్షంక్ష్,డి ఎస్పీ,రవీందర్ కి పోలీస్ సిబ్బందికి మరియు అన్ని ఏర్పాట్లు చేసిన మున్సిపాలిటీ కమిషనర్‌కి విద్యుత్ శాఖ ఎస్సి,డి,ఈ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

రంజాన్ వేడుకల్లో డిప్యూటీ తహసీల్దార్ సఫియొద్దీన్. మాజీ మున్సిపాలిటీ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాహేర్ గౌరీ బి ఎస్పీ నాయకులు బట్టు రాం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత టీకాలు

### మాచిరెడ్డిపల్లిలో ఘనంగా చిన్నపిల్లల టీకాల కార్యక్రమం

### ప్రభుత్వ ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలి

### మాచిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వడ్డే వెంకన్న

**నాగారం,అక్షిత న్యూస్:** మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో చిన్న పిల్లలకు టీకాల కార్యక్రమం అత్యంత ఘనంగా, సమర్థవంతంగా నిర్వహించబడింది. ఆరోగ్యశాఖ, మాతా – శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలకు హెల్త్ మరియు న్యూట్రిషన్ (పోషకాహారం) ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. గర్భిణీలు మరియు బారింతలు సమతుల్య ఆహ్వానం తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.

అదేవిధంగా శిశువులకు సమయానికి టీకాలు వేయించడం ద్వారా అనేక అంటూ వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఆరోగ్య సేవలు, ఉచిత టీకాలు, పోషకాహార పథకాలు, గర్భిణీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు, బాలింతల కోసం అందించే సదుపాయాలను ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని కోరారు. గ్రామస్థాయిలో అంగన్వాడి కేంద్రాలు, ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలను సమర్థవంతంగా ఉపయోగించు కోవడం ద్వారా కుటుంబాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రెండు



వారాలకు మించి దగ్గు కొనసాగడం, ఆకలి మందగించడం, శరీర బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ లక్షణాలు క్షయ వ్యాధి (టి.బి) వంటి ప్రమాదకర వ్యాధుల సంకేతాలు కావచ్చని, ముందుగానే పరీక్షలు చేయించుకోవడం ద్వారా సరైన చికిత్స పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డే వెంకన్న మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం తనకు ముఖ్యమని, ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరై లాభపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాతి నాగమణి కుమారుడు నాతి మధు, హెల్త్ అసిస్టెంట్ యాదగిరి, జె. ఎల్లమ్మ, బి. సంధ్య, అంగన్వాడి కార్యకర్త రామారపు సంతోష, ఆశా కార్యకర్త ఎన్. జయమ్మ, గర్భిణీలు, బాలింతలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్

**కల్వకుర్తి, అక్షిత న్యూస్:** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కోండ్రిగాన్ బోర్డ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో పెద్దిరెడ్డి చెరువు తండకు చెందిన వడ్త్యావత్ నంద్యా నాయక్ ఆకస్మిక మరణించడం జరిగింది. ఈరోజు నంద్యా నాయక్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడుద్దని ఎప్పుడు ఏలాంటి సహాయం కావాలన్నా అండగా ఉంటానని ధైర్యం చెప్పి తన రాధాకృష్ణ మెమోరియల్ చారి ట్రబుల్ ట్రస్టు ద్వారా 5000/-వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది అలాగే ఎక్వాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇంద్రనగర్ తండకు చెందిన సభావత్





లక్ష్మి రాత్రి ఆకస్మిక మరణం వారి కుటుంబానికి పరామర్శించి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి రాధాకృష్ణ మెమోరియల్ చారి ట్రబుల్ ట్రస్ట్ తరపున తక్షణ సహాయంగా 5000/- వేల రూపాయలు ఇవ్వడం జరిగింది అలాగే ఎక్వాయిపల్లి యువ నాయకుడుమహేష్ యాదవ్ 5000/-వేల రూపాయలు సభావత్ లక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈసందర్భంగా మృతుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా బిఆర్ఎస్ నాయకులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ తన చారిటబుల్ ట్రస్ట్ నుండి చనిపోయిన సభావత్ లక్ష్మి. వడ్త్యావత్ నంద్యా నాయక్ ఇద్దరి కుటుంబాలకు మొత్తం 15,000/- వేల రూపాయలు మృతుల కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది చనిపోయిన కుటుంబాలకు డబ్బులు ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని మృతుల కుటుంబ సభ్యులు రాదా కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈకార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్ డైరెక్టర్ వెంకటయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు నాయక్ నాయకులు మల్లేష్ శ్రీశైలం గోపి బాలు మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో.. ఈదుల్ ఫిత్ర్

### ఈద్గాహ్‌లో నమాజ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ఈదుల్ ఫిత్ర్ (రంజాన్ )పర్వదినం సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ ముస్లింలతో కలిసి పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గాహ్ లో నమాజ్ చేశారు. అనంతరం మిర్యాలగూడ మండలం అవంతిపురం ఈద్గాహ్ లో ప్రత్యేక ప్రార్ధనల అనంతరం అందరిని ఆలింగనం చేసి ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహబూబ్ అలీ, డి. స్కైల్యాబ్ నాయక్, ఎండి. జానీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, డిసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మునిసిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి నవీన్, కౌన్సిలర్లు ఎండి.మొయిజ్, షేక్ అబ్దుల్లా, ఎండి. ఫారుక్, ఎండి.అయూబ్, గిరిధర్, బూడిద సైదులు, ఎ. మనోజ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# తెలంగాణ ప్రజా సంక్షేమ బడ్జెట్

**కాశీబుగ్గ, అక్షిత న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై తెలంగాణ గంగపుత్ర సంఘం వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా కాశీబుగ్గలో మాట్లాడుతూ రాష్ట ప్రజల సంక్షేమ అభ్యున్నతి కోసం కొత్తగా 9 పథకాలను ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, చేయూత, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నాణ భోజనం, నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం, ఉద్యోగుల ప్రమాద బీమా పథకం, సీఎం ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం ఎటిసి ట్రేనీలకు స్కాలర్షిప్ పథకాలను ప్రకటిస్తూ పథకాలకు అవసరమైన నిధులను కూడా బడ్జెట్‌లో పొందుపరచడం పై ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి మంత్రి మండలికి తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి రాజేష్ ఖన్నా కృతజ్ఞతభివందనాలు తెలిపారు.



### ముస్లిం సోదర, సోదరీమణులందరికీ

# రంజాన్ శుభాకాంక్షలు..

### టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి, అక్షిత న్యూస్:** ఆమనగల్ లయన్స్ క్లబ్ పిఆర్వో పాషా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆమనగల్ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి హాజరైన..ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా పాషా ఆతిథ్యాన్ని స్వీకరించి, అనంతరం పాషాకి మరియు వారి కుటుంబసభ్యులకురంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ పవిత్ర రంజాన్ మాసం ఐక్యత,సహనం,దాన ధర్మాలకు ప్రతీకగా నిలుస్తుందని, అల్లాహ్ కృపతో అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పిఆర్వో పాషా తో పాటు వారి కుటుంబ సభ్యులు అలీం, ఆదిల్,అజీమ్,ఖలీం,హాజీజ్,రబ్బానీ,నసీర్ తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీకగా పండుగలు

### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** మతసామరస్యానికి ప్రతికగా పండుగలు జరుపుకోవాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు.పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి శుక్రవారం ఆసిఫాబాద్ పట్టణంలోని నూర్‌నగర్ ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణ, సహనం, దాతృత్వం , సోదరభావానికి ప్రతీకగా



నిలుస్తుందని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఈద్గా వద్దకు వచ్చిన ముస్లిం సోదరులను ఎమ్మెల్యే ఆత్మీయంగా పలకరించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి అహ్మద్, సీనియర్ నాయకురాలు మార్సుకోల సరస్వతి, నాయకులు అలీ బిన్ హైమద్, అన్సార్, హైమద్, నిసార్, రవి, అశోక్, సల్మాన్, అలాగే ఉమాదేవి, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
ఆదివారం । 22 । మార్చి । 2026

### భార్య మృతితో భర్త మనస్తాపం

# ఎస్ఐ ఆత్మహత్య

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** కరీంనగర్ రెండవ ఠాణా ఎస్ ఐ చంద్రశేఖర్ ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. గత ఐదు రోజుల క్రితం చంద్రశేఖర్ భార్య దివ్య గన్నేరు పప్పు తిని ఆత్మహత్య చేసుకోగా కడుపు నొప్పి తో ఆత్మహత్య చేసుకుందనీ పోలీసులకు భర్త ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో దివ్య మృతదేహాన్ని స్వగ్రామం ఇల్లందకుంట మండలం



సీతంపేటకు తరలించగా సీతంపేట గ్రామంలో దివ్య ఆత్మహత్యకు భర్త చంద్రశేఖర్ కారణమని మృతురాలి బంధువులు దాడికి ప్రయత్నించారు. దీంతో గ్రామస్తులు, బంధువుల నిరసనల మధ్య మృతురాలి తల్లి దండ్రులు అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా శనివారం ఐదురోజుల కార్యక్రమానికి అత్తగారింటికి వచ్చిన ఎస్సై చంద్రశేఖర్ అత్త గారింట్లోనే ఉరి వేసుకొని బలవర్మరణానికి పాల్పడ్డాడు. గదిలో నుండి బయటికి రాకపోవడంతో అనుమానంతో చూడగా ఉరి వేసుకొని ఉండ డంతో జమ్మికుంటలోనీ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారణ చేశారు. చంద్రశేఖర్ మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

**అనాథలుగా పిల్లలు:** ఎస్సై చంద్రశేఖర్, అతని భార్య దివ్య మరణంతో ఈ సంఘటన జిల్లాలో హృదయ విదారకత నెలకొంది. వీరికి కలిగిన సంతానం అనాథలుగా మిగిలిపోవాల్సి వచ్చింది.

## రంజాన్ సందర్భంగా ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు

### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని ఎల్‌బీ నగర్, మట్టేవాడ (పోతన నగర్), ఖిలా వరంగల్ ఈద్గాల్లో ముస్లిం సోదరులతో శనివారం కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అల్లాహ్ దీవెనలతో ప్రజలందరికీ సుఖ





శాంతులు,ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగ సోదరభావం, దాతృత్వం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మత సామరస్యాన్ని పెంపొందించే ఈ పండుగను అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు, స్థానిక ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే మైనారిటీల సంక్షేమం

### మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

### నల్లమోతు సిద్దార్థ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తోనే మైనారిటీల సంక్షేమం సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీ మణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గా, అవంతీపురంలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా నల్లమోతు సిద్దార్థ మాట్లాడారు. అవంతీపురం ఈద్గా అభివృద్ధి కోసం కేసీఆర్ సర్కార్ అవసరమైన నిధులను మంజూరు చేసిందన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని పునరుద్ఘాటించారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి,ప్రేమ, దయ, సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని, తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పర్వదినం ప్రతీక అని నల్లమోతు సిద్దార్థ తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం కేసీఆర్ సర్కార్ అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, నేటికీ గుణాత్మక ఫలితాలనిస్తున్నాయని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో



రంజాన్ పండుగను జరుపుకోవాలని నల్లమోతు సిద్దార్థ ఆకాంక్షించారు. నల్లమోతు సిద్దార్థ వెంట తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ డిఫెండర్, నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దూం పాషా, కౌన్సిలర్ మొహమ్మద్ ఇలియాజ్, సాధినేని శ్రీనివాస్ రావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్, ఫణి కుమార్, సలీం, గయాజ్,శ్రవణ్, జానీ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీ అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితమా..?

- ఓటర్ల ను మభ్యపెట్టడానికే శిలాఫలకం
- అభివృద్ధికి ఆమడ దూరంలో ఎస్సీ కాలనీ

### పట్టించుకొని గ్రామ పాలకవర్గం, నాయకులు

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** ఓటర్లను మభ్యపెట్టడానికే శిలాఫలకాలు వెలిశాయా అంటే తీరు కొట్టొచ్చెట్టు కనిపిస్తుంది. ఎన్నికల సమయాలలో నాయకులకు ప్రజా సమస్యలు గుర్తుకొస్తాయి కానీ ఎన్నికలు ముగిశాక ఏళ్ల తరబడి ఆ సమస్యలు దర్శనమిస్తున్నాయి. హామీలకే పరిమితమైన దళిత కాలనీలో సమస్యలు దర్శనమిస్తున్న పాత పాలకులు, కొత్త పాలకులు పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. వివరాల్లోకి వెళితే మండలంలోని నీర్నెముల గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో ఎస్ సి కాలనీలో




అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం ఎన్నిసార్లు విన్నవిం చిన పట్టించుకొనే నాథుడే లేడు. ప్రస్తుత ప్రభుత్వంలో శిలాఫలకం వేసి అభివృద్ధి పనులు మరిచి, డ్రైనేజీ లేకపోవడంతో రోడ్డుపైనే మురికి నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతున్నప్పటికి కొత్త పనుల పేరుతో అక్కడ కాలనీ ను గాలికొదిలేశారు. ఆ నీటిలో దోమలు ఆవాసాలు ఏర్పాటు చేసుకొని కాలనీ వాసులు రోగాల బారిన పడుతున్న పాలకులకి పదవులు తప్ప ప్రజా సమస్యలు పట్టడం లేదని బాహాటంగా విమర్శిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి అదనపు నిధులు మంజూరు చేసి మురికి నీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

### అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్ నగర్ ఈద్గా వద్ద మైనారిటీ సోదరులను కలుసుకుని షాద్ నగర్ ఎమ్మెల్యే వీరేపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి రంజాన్ పండుగ ముబారక్ తెలిపారు. రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతి కానీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన ఈ రంజాన్ నెలలో





ఉపవాసదీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసుకోవడానికి, మంచి మార్గంలో నడవడానికి, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించడానికి ఒక మంచి అవకాశం అని అన్నారు. పేదలకు దానం చేయడం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుందనీ,. ఈ రంజాన్ మీ జీవితంలో ఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తున్నానని వివరించారు. మీరు చేసే ప్రతి ప్రార్థనకు అల్లాహ్ ఆశీస్సులు లభించి, మీ కోరికలు అన్నీ నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుంటూ.. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస వేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మైనారిటీ సోదరులు మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

### ఈద్ ఉల్ ఫితర్ సందడి మసీదుల్లో భక్తుల రద్దీ
### పేదలకు సహాయం దానం జకాత్ తో మానవత్వానికి నిదర్శనం
### శాంతి ఐక్యతత్వం రంజాన్ పండుగ ప్రత్యేక

**నాగారం, అక్షిత న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శనివారం ముస్లిం సోదరులు పవిత్రమైన రంజాన్ పండుగను అత్యంత భక్తి, శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే మసీదులు భక్తులతో కిక్కిరిసిపోయి ప్రత్యేక నమాజ్ లతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ సంప్రదాయ దుస్తులు ధరించి పండుగ ఉత్సాహాన్ని చాటుకున్నారు. పవిత్ర రంజాన్ నెల ముగింపు సందర్భంగా జరుపుకునే (ఈద్ ఉల్ ఫితర్) వేడుకలు గ్రామాల వారిగా ఘనంగా నిర్వహించ బడ్డాయి. శనివారం ఉదయం ప్రత్యేక ఈద్ నమాజ్‌ల కోసం మసీదులు, ఈద్ గాహే ప్రాంగణాలు భక్తులతో నిండిపోయాయి. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం అలింగణం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ శుభా కాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను కాపాడుకోవా లని సందేశం ఇచ్చారు. రంజాన్ నెలలో పాటించిన ఉపవాస దీక్షలు, ప్రార్థనలు మనస్సును పవిత్రం చేయడమే కాకుండా మంచి మార్గంలో నడిపిస్తాయని తెలిపారు. దానం (జకాత్), సహాయం, క్షమాభావం, వంటి విలువలను ప్రతి ఒక్కరు తమ జీవితంలో కొనసాగించాలని సూచించారు. గ్రామాలలో ఈద్ వేడుకల సందర్భంగా పేదలకు ఆహారం, బట్టలు పంపిణీ చేయడం, మిఠాయిలు పంచుకోవడం వంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయి. ప్రత్యేకంగా పిల్లలకు పండుగ ఆనందాన్ని పంచేందుకు కుటుంబ సభ్యులు కొత్త దుస్తులు, బహుమతులు అందించారు. మహిళలు ఇంటి వద్ద వివిధ రకాల స్వీట్లు, వంటకాలు సిద్ధం చేసి బంధుమిత్రులతో పంచుకున్నారు.





మరోవైపు ఇతర మతాల ప్రజలు కూడా ముస్లిం సోదరులతో కలిసి ఈద్ వేడుకల్లో పాల్గొని సామరస్యానికి నిదర్శనంగా నిలిచారు. గ్రామాలలో సంతోషకరమైన, ప్రశాంత వాతావరణం నెలకొని ప్రజలు పండుగను ఆనందంగా జరుపుకున్నారు. గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పండుగలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రేమ, గౌరవం, సహ కారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చేయి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**




విద్యారంగ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని, ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వమేనని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం స్థానిక గీతా భవన్ చౌరస్తా వద్ద ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బడ్జెట్ పతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 8.22 శాతం నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తు శుద్ధి ఉందని తెలిసిందన్నారు.

ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో డొల్లతనం కనిపిస్తుందని కనీసం విద్యారంగానికి కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ను కూడా విద్యారంగని కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఈ సంవత్సరానికి 8.22 శాతం మాత్రమే కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పదివేల కోట్ల పెండింగ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వ మాత్రం కేవలం పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ 4.343 కోట్లు కేటాయించి చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏమిటన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 1000 కోట్లు, చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి 400 కోట్లు కేటాయిస్తే రాష్ట్రంలో ఉన్న మిగతా విశ్వవిద్యాలయాల పరిస్థితి ఏంటని రాష్ట్రంలో ఉన్న ఉన్నత విశ్వవిద్యాలయాలకు తక్కువ నిధులు కేటాయించడం తగదన్నారు.యంగ్ ఇండియా సమీకృత గురుకులాలకు సుమారుగా 5000 కోట్ల రూపాయలను కేటాయిస్తే, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పరిస్థితి ఏంటని,సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల ఊసే లేదన్నారు. డిగ్రీ కళాశాలలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు,విద్యా దారిద్ర్యానికి దారి తీస్తాయని అన్నారు.

తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం అధిక నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధికి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నునావత్ శ్రీనివాస్ నాయక్, నగర ఉపాధ్యక్షుడు కసిరెడ్డి సందీప్ రెడ్డి, నగర సహాయ కార్యదర్శి బోయిని విష్ణువర్ధన్, నాయకులు సంపత్, సాయి కృష్ణ అశోక్, అభి తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం గోడపత్రికలు ఆవిష్కరణ

**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:** లింగాల మండల కేంద్రంలో కోదండ రామస్వామి వారి దివ్య కృపతో నిర్వహించబడుతున్న సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం (తలంబ్రాలు) కార్యక్రమానికి సంబం ధించిన గోడపత్రికను శనివారం లింగాల మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో గోడపత్రికలు విడుదల చేయడం జరిగింది.

ఈ గోడపత్రికను లింగాల మండల సర్పంచ్ ఈశ్వరమ్మ – వెంకటయ్య,ఉప సర్పంచ్ శ్రీ నాయకపు వీరస్వామి . కోదండ రామస్వామి దేవాలయ కమిటీ – లింగాల వారి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులతో



పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



### నిరుపేద కుటుంబానికి అండగా

# ఎన్నారై ఆర్థిక సాయం

**-ఎన్నారై రాఘవేందర్ గౌడ్**

**కల్వకుర్తి,అక్షిత న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తొంట పరిష రాములు తండ్రి బచ్చన్న అనారోగ్యంతో బాధపడుతు సొంత ఇల్లు కూడా లేకవారి పరిస్థితి అయోమయంగా మారడంతో పరుశరాములు స్నేహి తుడు వారికి ఒక రూమ్ ఇల్లు కట్టడానికి.ఎన్నారై లో ఉంటున్న పరశు రాములు క్లాస్మెంటు వేముల రాఘవేందర్ గౌడ్ 50వేల రూపాయలను సింగం విజయ్ గౌడ్ ద్వారా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, డైరెక్టర్ శివ కళ్యాణ్, గౌడుగు బాల్ చందర్,తాళ్ల సురేష్ గౌడ్, వార్డ్ నెంబర్లు బి మాణిక్యరావు, ఎండి యూసుఫ్, గౌడుగు తిరుపతయ్య, పేరే కృష్ణయ్య, వర్గాల దేవయ్య, గౌడుగు ఆదర్శ్, శివ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు,

## సీఎం సహాయనిధి నిరుపేదలకు పెద్ద వరం

**-శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్**

**కల్వకుర్తి అక్షిత న్యూస్:** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన గౌడుగు కృష్ణయ్య కు 54 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించారు.వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్



పేదలకు పెద్దవరం అని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ గౌడుగు బాల్ చందర్, గౌడుగు ఆదర్శ్, గౌడుగు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం హన్మకొండలోని బొక్కల గడ్డ, పోతన నగర్



ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రార్థనలను సజావుగా జరిగేందుకు పోలీస్ అధికారుల చేపట్టిన భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ స్థానిక ఏ.ఎస్పీ శుభం,ఏసీపీ నర్సింహా రావు, ఇన్స్పెక్టర్ ఇతర పోలీస్ అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.





# బాధితులకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ

## భద్రకాళి దేవాలయ మాడవీధుల అభివృద్ధికి నష్టపోయిన బాధితులకు ఇండ్లు కేటాయించిన ప్రభుత్వం

**వరంగల్, అక్షిత బ్యూరో:** అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమణి. అభివృద్ధి కార్యక్రమాల వల్ల నష్టపోయే ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కలెక్టర్ చాహత్ బాజ్పాయి, అన్నారు

శనివారం హనుమకొండలోని కూడా కార్యాలయంలో భద్రఖాళీ ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మాడ వీధుల నిర్మాణం కారణంగా ఇళ్లను కోల్పోతున్న భూ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ఎమ్మెల్యే డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలను అందజేశారు.

భద్రఖాళీ ఆలయ అభివృద్ధి అనేది చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన అంశమని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంటనే నిధులు కేటాయించి ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మాడ వీధుల నిర్మాణం చేపట్టడంతో కొన్ని కుటుంబాలు తమ ఇళ్లను కోల్పోతున్న నేపథ్యంలో 17 కుటుంబాల వారికి డబుల్ బెడ్రూం లు కేటాయించి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు.

# సిర్సనగండ్ల రామచంద్రుని సేవలో మంత్రి జూపల్లి

## బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ..

## ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన సిర్సనగండ్ల క్షేత్రం శనివారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించి





సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, దేవస్థాన అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మంత్రి జూపల్లి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఈ నెల 26 నుంచి జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాల గోడపత్రికను (పోస్టర్) ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టనున్న వివిధ మౌలిక సదుపాయాల కల్పన పనులకు మంత్రి భూమిపూజ చేశారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను పర్యాటక పరంగా అభివృద్ధి చేస్తున్నామని, సిర్సనగండ్లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఆలయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## వెన్నచర్లలో జిల్లా స్థాయి కబడ్డి టోర్నమెంట్ దాత

## మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామములో ఉగాది పండుగ సందర్భంగా కీర్తిశేషులు సూర్య బాల గౌడ్ కీర్తిశేషులు మాజీ ఉపసర్పంచ్ గడ్డిగోపుల పర్వతాలు జ్ఞాపకార్థంగా నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించరు. వెన్నచర్ల జట్టుకి మొదటి బహుమతి 20,000/- నాగర్ కర్నూల్ రెండవ బహుమతి 15,000/- వావిల్లబావి మూడవ బహుమతి 10,000/- నాగర్ కర్నూల్ మిషన్ 5000/- అలాగే టోర్నమెంట్ మ్యాచ్లో బెస్ట్ రైడర్‌గా డి సుదీష్, బెస్ట్ డిపెండర్‌గా గణేష్ అందుకోవడం జరిగింది.





టోర్నమెంటు దాత మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు క్రీడాకారులకు ఇక్కడ పెద్దలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ గెలుపొందినటువంటి కబడ్డి జట్టుకు బహుమతి కప్పు అందించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ యొక్క టోర్నమెంట్ మా గ్రామ పెద్దలైనటువంటి కీర్తి శేషులు సూర్య బాల గౌడు, గడ్డిగోపుల పర్వతాలు డిప్యూటీ సర్పంచ్ జ్ఞాపకంగా ఈ యొక్క జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతగా కొనసాగించినటువంటి ఆర్గనైజర్ లందరికీ అభినందనలు తెలియజేశారు. అలాగే వారు కూడా చిన్నప్పటినుండి క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి మ్యాచ్లో గెలవడానికి ప్రయత్నం చేసే వాళ్ళము ప్రస్తుత క్రీడాకారులు కూడా ప్రతి ఆటలో గెలుపు వోటములు సహజం కాబట్టి ఓటమిని జీర్ణించుకొని మళ్లీ రాబోయే మ్యాచ్లో గెలవడం కోసం ప్రయత్నం చేస్తే కచ్చితంగా మన ప్రయత్నం విజయాన్ని అందుకోవచ్చు అని అన్నారు. అలాగే క్రీడాకారులందరూ ప్రతిరోజు వ్యాయామం చేస్తూ శరీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటూ యోగ నేర్చుకుని ఆరోగ్యవంతంగా ఉంటూ మానసిక ధైర్యం కోల్పోకుండా ప్రతిరోజు వ్యాయామం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమములో గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగపురి విష్ణు, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపాల్ రావు,గ్రామ ఉపసర్పంచ్ బై రాముడు, మాజీ సర్పంచులు వి సత్యం పగడాల చిన్నయ్య, మాజీ ఎంపిటిసి డి రవికుమార్,గ్రామ నాయకులు వి బాలింగ చారి, జంగం పెద్దనాగరాజు,వార్డు మెంబర్స్ వంగూరి చెన్నమ్మ రామకృష్ణ,కోళ్ల సుదర్శన్, వంగూరి రాంప్రసాద్, దేవరపాగ మంజుల దేవరాజ్, ఓర్సు నాగమ్మ చిన్న సుల్తాన్, బైని శివ లీల బాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్‌పర్సన్ బచ్చలకూరి నాగరాజుని సన్మానించిన ముస్లిం సోదరులు

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** నేలకొండపల్లి మండలం కొరట్లగూడెంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ బచ్చలకూరి నాగరాజు వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి వారితో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి సహనంతో-అపారవిశ్వాసంతో అత్యంత భక్తి శ్రద్దలతో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేస్తారని ఆయన అన్నారు. త్యాగాలకు చివరి అంకమైన ఈద్-ఉల్-ఫితర్ ఈ సర్వ మానవాళిలో సోదరభావం సమానత్వం సమైక్యత దాతృత్వ స్ఫూర్తిని నింపుతుందని ఆయన తెలిపారు. అనంతరం స్పోక్స్ పర్సన్ గా నియమితులైన నాగరాజును ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సలీం మహబూబ్ పాషా సోహెల్ అజీద్ సైధు రియన్ పాషా నాగుల్ పాషా



జానీ షేక్ సలీం రియాజ్ సైదా బోదులు అక్బర్ భాష లాలు సైద నజీర్ తదితరులు పాల్గొన్నారు.


# మా సారు మాకు రక్షణగా ఉంటారు..!

## అన్ని విధాల మాకు అందుబాటులో ఉంటారు

## పదవ తరగతిలో ఉత్తీర్ణత అయ్యేందుకు ఎంతో కృషి

## లింగాల ప్రభుత్వ గిరిజన వసతి గృహం విద్యార్థులు

**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:** లింగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహం వార్డెన్ మాకు ఎంతో అడ్డగా ఉంటూ, మాకు రక్ష నగా ఉంటూ అన్ని విధాల కృషి చేస్తున్నారని విద్యార్థులు కోరుతున్నారు శనివారం అక్షిత దినపత్రిక వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు ఈ ఏడాది పదవ తరగతి పరీక్ష రసేవరు మొత్తం విద్యార్థులు 43 మంది విద్యార్థులు ఉన్నారని మాకు మా యొక్క హాస్టల్ వార్డెన్ బాలస్వామి రాత్రి వేళలో మా దగ్గర ఉంటూ మాకు ప్రత్యేక టూటర్ ద్వారా ప్రత్యేక తరగతులు చెప్పించడం జరుగుతుంది. హాస్టల్లో మొత్తం 208 మంది విద్యార్థులు కలరు. హాస్టల్లో ప్రభుత్వం ద్వారా వచ్చే వస్తువులు విద్యార్థులందరికీ అందించడం జరిగింది. కాస్మెటిక్స్ సబ్బులు నూన్. మరియు దుప్పట్లు స్పోర్ట్స్ డ్రెస్. యూనిఫామ్స్ వైట్ డ్రెస్ నోటు పుస్తకాలు అందించడం జరిగింది. ప్రత్యేకంగా 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్ .స్కేల్. పెన్సిల్. పెన్ను. అందించడం జరిగింది. అదేవిధంగా హాస్టల్లో వారానికి గుడ్లు మూడుసార్లు. అరటిపండ్లు మూడుసార్లు. ఆదివారం బుధవారం చికెన్ విద్యార్థులకు అందజేయడం జరుగుతుంది. అదేవిధంగా విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందించడం జరుగుతుందని విద్యార్థులు తెలిపారు.





**ప్రతిరోజు వార్డెన్ మా దగ్గర ఉంటున్నారు: ఆకాష్, పదవ తరగతి**

మా యొక్క వసతి గృహంలో హాస్టల్ వార్డెన్ బాలస్వామి మా దగ్గర ఉంటూ అన్ని విధాల సహకరిస్తున్నారని విద్యార్థి ఆకాష్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత కోసం ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

**వసతి గృహంలో భోజనం చాలా బాగుంటుంది: చరణ్, పదవ తరగతి**

వసతి గృహంలో ప్రతిరోజు మెనూ ప్రకారము భోజనం అందజేస్తున్నారని తెలిపారు. వారానికి రెండుసార్లు చికెన్‌తో కూడిన కర్రీ పెట్టడం జరుగుతుంది.

## హాస్టల్ వార్డెన్ :సనాతన బాలస్వామి



వసతి గృహంలో మొత్తం విద్యార్థులు 208 మంది కలరు. ఇందులో ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థుల సంఖ్య 43 మంది. విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత అయ్యే దిశగా కృషి చేస్తున్నా.

# బడ్జెట్‌లో బీసీ వర్గాలను, కార్మిక రంగాలను మోసం చేసిన సర్కార్

## నిరసన వ్యక్తం చేసి బడ్జెట్ ప్రతులను దహనం చేసిన బిసి సంఘాలు

**వరంగల్, అక్షిత బ్యూరో:** హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఏకశిలా పార్కు దగ్గర జిల్లాలోని బీసీ సంఘాలు,కుల సంఘాల నాయకులు మేధావులు మహిళలు బీసీ సబ్ ప్లాన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్ర బడ్జెట్లో 56% జనాభా కలిగినటువంటి మెజార్టీ బీసీలకు కేవలం 12,511 కోట్ల బడ్జెట్ను మాత్రమే కేటాయించడం చాలా సిగ్గుచేటని బీసీల అందరిని అవమానించినట్లే అని అదేవిధంగా వ్యవసాయం తర్వాత చేతి వృత్తుల కార్మికులు ముఖ్యమని వారికి అతి తక్కువ బడ్జెట్ కేటాయించడం చేతి వృత్తుల కించపరచడమేనని ఇంత తక్కువ బడ్జెట్లో కేటాయిస్తే వృత్తి ఆధారిత రంగాలు ఎలా అభివృద్ధి చెందు






తుందని కార్మికులు ఎలా జీవిస్తారని ఇప్పటికైనా పున పరిశీలన చేసి ఎంబీసీ, బీసీల, కార్మిక వర్గాలకైతేనేమి, ఎవరెవరు జనాభాకు అను గుణంగా వారి ఆర్థిక సామాజిక పరిస్థితులను బట్టి బడ్జెట్ కేటాయింపులు ఉండాలని కుల సంఘాల నాయకులు బీసీ సంఘాలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనగా ర్యాలీతో అదాలత్ సెంటర్లో అమరవీరుల స్థూపం దగ్గర నిరసన తెలియజేసి ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వము బీసీలపై చూపే సవతి ప్రేమను పక్కనపెట్టి నిజాయితీగా నిబద్ధతతో జనాభా దామాషా ప్రకారం హామీ ఇచ్చినట్లుగా బడ్జెట్ కేటాయింపులు జరగాలన్నారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీ మనోహర్ డాక్టర్ శేషు, సారంగపాణి, డా ,చందామల్లయ్య,విజయబాబు బెనర్జీ డాక్టర్ వీరస్వామి క్రాంతి కుమార్ డాక్టర్ కూరపాటి రమేష్ ఎదునూరి రాజమౌళి ప్రొఫెసర్ రవీందర్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు



# అంబటిపల్లి గ్రామ ముస్లిం సోదరులకు రంజన్ పండగ శుభాకాంక్షలు

### అంబటిపల్లి గ్రామ సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:**

లింగాల మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామ స్థానిక ఈద్గాలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని నమాజ్ చేసుకున్న ముస్లిం మైనార్టీ సోదరులను ఈద్గా దగ్గర కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపినా అంబటిపల్లి గ్రామ సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి ,ఉప సర్పంచ్ తిప్పరాజు మల్లేష్ . ఈ సందర్భంగా సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ రంజన్ పండగ అనేది శాంతి, సహనం, దానధర్మాలకు పెట్టింది పేరని అన్నారు. పండగ సందర్భంగా సర్పంచ్ మజీద్ ఇమామ్ ఆఫ్తాబ్ ఆలంకు రూ.2000" రంజాన్ తోఫా అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గ్రామ పెద్దలు దేశమోని గోవిందు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజేష్ సిద్దాపురం మాధవులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి క్రికెట్ పోటీల్లో రాంపూర్ విజయం

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:**

ఉగాది పండుగ సందర్భంగా లింగాల మండల స్థాయిలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీల్లో రాంపూర్ గ్రామం క్రీడాకారులు ఎంతో విజయవంతంగా క్రికెట్ పోటీల్లో ఐదు రోజులు ఆటలు ఆడి నేడు శనివారం ఐదు మ్యాచ్లపై విజయం సాధించారు. మొదటి మ్యాచ్ లో బంజారా సూపర్ కింగ్స్ లింగాల పై రాంపూర్ గెలుపు. అదేవిధంగా సెకండ్ మ్యాచ్ లో అప్పయిపల్లి పై రాంపూర్ గెలుపు. థర్డ్ మ్యాచ్ లో అవుసలికుంట పై రాంపూర్ గెలుపు. ఫోర్త్ మ్యాచ్ లో రాయవరం పై రాంపూర్ గెలుపు , ఫిఫ్త్ మ్యాచ్ కొత్తకుంటపల్లిపై రాంపూర్ గెలుపు. వరుసగా ఐదు



గ్రామాలపై విజయం సాధిస్తూ మండలంలో మొట్టమొదటి రాంపూర్ క్రీడాకారులు గా పేరుపొందారు. ఎంతో ఉత్సాహంగా గత ఐదు రోజుల నుండి ఆడుతున్న క్రికెట్ పోటీల్లో కెప్టెన్ మేడారం శ్రీకాంత్ ఆధ్వర్యంలో విజయవంతంగా ఆడి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అతి నారపు శివకుమార్. క్రీడాకారులు రాము కాశీ మల్లేష్ మహేష్ అంజి రాకేష్ నరేష్ శివశంకర్. శ్రీకాంత్ మల్లేష్ అంజి శివరాం. తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఫార్మసీ విద్యార్థినికి చేయూత

### -పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు భేష్

### -టిజిఓ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** పరమత సహనం నిరుపేదలకు సాయం రంజాన్ పర్వదిన సందేశమని అట్టి రంజాన్ పర్వదినం నాడు యంఫార్మసి విద్యార్థినికి చేయూత అందించిన పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అందరు ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు కోరారు. శనివారం నాడు టిఎన్జీఓ కార్యాలయం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో యంఫార్మసి విద్యార్థిని కందిమళ్ళ వైష్ణవికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందించిన ఇరవైవేల రూపాయల చెక్కును ఏలూరి శ్రీనివాసరావు అందజేశారు. ట్రస్ట్ చేయూత సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమా జానికి సేవ చేయాలని ఏలూరి శ్రీనివాసరావు కోరారు. ముదిగొండ మండలం కమలాపురం గ్రామానికి చెందిన కందిమళ్ళ వీరాస్వామి-



ఉషారాణి దంపతుల కుమార్తె అయిన వైష్ణవి ఉన్నత విద్యకు తల్లిదండ్రులు అభ్యర్ధన మేరకు చేయూత అందించాలని తీసుకున్న నిర్ణయం మేరకు ఈరోజు చెక్కు ద్వారా అందించామని ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు టీజీఓ జిల్లా ప్రధానకార్యదర్శి మోదుగు వేలాద్రి టీఎన్జీఓ జిల్లా నాయకులు సూరంపల్లి రాంబాబు తాళ్ళూరి శ్రీకాంత్ కోటగిరి రుక్మారావు విద్యార్థిని తల్లి కందిమళ్ళ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా రంజాన్ వేడుకలు

### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు

**కోదాడ, అక్షిత ప్రతినిధి:**

సత్యం, ధర్మం, పవిత్ర ఆలోచనల సమాహారమే రంజాన్ అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. శని వారం కోదాడ పట్టణం లోని సాలార్జంగ్ పేట ఈద్గాలో రంజాన్ పర్వ దినం ప్రార్థనల అనంతరం మునిసిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి ముస్లిం లకు ఈద్ ముబారక్ తెలిపి మాట్లాడారు.

పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన నెల రంజాన్ అని మానవకోటికి ఇది మార్గదర్శకం అన్నారు.అల్లాహ్ కు కృతజ్ఞతలు





తెలిపే ఆనంద వేడుక రంజాన్ అన్నారు. ముస్లింల సంక్షేమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల సహకారం తో కృషి చేస్తామన్నారు. ఈద్గా, షాది ఖానా లకు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు నిధులు మంజూరు చేశారన్నారు.

ముస్లిం సమాజానికి ఈద్ ముబారక్ తెలిపారు. కాగా పాలక వర్గం పక్షాన ముస్లిం ఈద్గా ప్రార్థనలకు ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లపట్ల ముస్లిం లు ఆనంద ఉత్సవాలు వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు స్థానిక కౌన్సిలర్ చీమ నరేష్ బాబు, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కందుల కోటేశ్వరరావు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ కర్రీ సుబ్బారావు పబ్బా గీతా దేవి కమిషనర్ రమాదేవి, బాగ్దాద్, బాజాన్, అజీమ్, మధర్, సాహెబ్, ఫయాజ్, మునిసిపల్ పలు వార్డుల కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

# ఐక్యత..శాంతికి ప్రతీక రంజాన్

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

### షాద్ నగర్ ఈద్గా వద్ద మైనారిటీ సోదరుల ప్రార్థన

### రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంజాన్ మాసంతో సమాజంలో ఐక్యత,శాంతి పరస్పర గౌరవం పెరుగుతుందనీ ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరగుంటనవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద రంజాన్ సందర్భంగా మైనార్టీ సోదరుల ప్రార్థనకు చేసు కొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ఉప వాసం ద్వారా కేవలం ఆధ్యాత్మిక శుద్ధి



మాత్రమే కాదని ,పరస్పర గౌరవం, సహనం వంటి విలువలను కూడా నేర్పిస్తుందని విభిన్న మతాలు ఉన్నా మనందరి లక్ష్యం శాంతి, మానవత, సౌభ్రాతృత్వమేనని ఐక్యతతో ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఈ రంజాన్ పర్వదినం మనలో ప్రేమను పెంపొందించి, సమాజంలో శాంతి,ఐక్యతను బలపరచాలని అన్నారు.